ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER: APTEL/2014/58382

11-10-2025

మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 306 పేజీలు-04 వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD శనివారం WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

రూ. 750 కోట్ల భూమిని కాపాడిన హైడ్రా



- బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో 5 ఎకరాల భూమి స్వాధీనం
- కబ్జాలకు పాల్పడిన అక్రమార్కులపై హైడ్రా కొరడా

02

త్రిష సెటైర్‌తో షాకిచ్చిందిగా...

- హనీమూన్ షెడ్యూల్ కూడా ప్లాన్ చేసేయండి అంటూ రూమర్లపై పంచ్

02

దీపికా పదుకొనెకు కేంద్రం అరుదైన గౌరవం



- తొలి మానసిక ఆరోగ్య రాయబారిగా నియామకం
- మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతపై దీపిక హర్షం

02

TELANGANA RISING 2047

తెలంగాణ రైజింగ్ -2047 కోసం

సిటిజన్ సర్వే

ప్రతి పౌరుడు పాల్గొనాలని ప్రభుత్వం రిక్వెస్ట్

రోడ్ మ్యాప్ రూపకల్పనలో భాగస్వామ్యం కల్పించాలని సూచన

హైదరాబాద్, మహా: రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగన నిలపడం, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లయ్యే 2047 నాటికి సాధించాల్సిన ప్రగతి లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిన తెలంగాణ రైజింగ్ విజన్2047 రోడ్ మ్యాప్ రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించారు. ఈ రోడ్ మ్యాప్ రూపకల్పనలో ప్రజల ఆలోచనలు, వారి సూచనలను పరిగణలోకి తీసుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని సంకల్పించిన ప్రభుత్వం మిగతా 2లో

SRI GOLD
TRUSTED GOLD BUYERS

బంగారం ధరలు	
24 క్యారెట్	1,24,150
22 క్యారెట్	1,13,800
సిల్వర్ (కేజీ)	1,67,000

కిషన్ రెడ్డికి అగ్నిపరీక్ష

సొంత పార్లమెంట్ పరిధిలోనే బైపోల్

కేంద్రమంత్రిగా.. రాష్ట్ర బిజెపి పెద్దదిక్కుగా ఉన్న నేత

జూబ్లిహిల్స్ ఫలితం.. తేడాకొడితే టార్గెట్ చేయాలని చూస్తున్న వ్యతిరేకులు

సికింద్రాబాద్ నుండి వరుసగా నెగ్గిన కిషన్ రెడ్డి

రాష్ట్రపార్టీ.. పదవులు, నియామకాలు అన్నీ కిషన్ రెడ్డి కనుసన్నల్లోనే

హైదరాబాద్ - మహా:

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి జూబ్లిహిల్స్ బైపోల్ కీలకంగా మారింది. తన సొంతపార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఈ ఎన్నికలో పార్టీని గెలిపించుకోవడం ఆయనకు అతిపెద్ద సవాల్. కిషన్ రెడ్డి తెలంగాణ బిజెపిని శాసించే కీలక నేత. ఎవరికి పదవులు రావాలన్నా.., నియామకాలు జరగాలన్నా.. తెలంగాణ పార్టీలో ఎవరి జాతకాలు మారినా అది కిషన్ రెడ్డికి తెలియకుండా జరగదనేది పార్టీ నేతలందరూ భావించే సత్యం. బిజెపి సిద్ధాంతాలతోనే పార్టీ బలంగా ఉన్నా.. బలహీనంగా ఉన్నా ఒకే లక్ష్యం, ఒకే గమ్యంతో పనిచేసి ఉన్నత శిఖరాలకు చేరిన కిషన్ రెడ్డి ని టార్గెట్ చేసే నాయకులు ఇటీవల కాలంలో ఎక్కువయ్యారు. ఒకప్పుడు హైదరాబాద్ పార్టీగా ఉన్న బిజెపిని తెలంగాణ అంతటా పార్టీ అక్కున చేర్చుకుంటున్నా, హైదరాబాద్ కరీంనగర్ గడప పదవులు దాటకుండా చేయడంలో ఆయన పాత్ర ఉందని పార్టీ నేతలు తరచూ గుసగుసలు పెడతారు. మిగతా 2లో

జీహెచ్ఎంసీపైనా ఎఫెక్ట్

ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే బిజెపికి పెద్ద షాక్ గా మిగులుతుంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బైపోల్ లో కాంగ్రెస్ విజయం సాదించింది. ఇపుడు ఈ బైపోల్ లోనూ కాంగ్రెస్ గెలిచి.. బిజెపి గౌరవం దక్కించుకోకుంటే జీహెచ్ఎంసి ఎన్నికలపై, పార్టీ విస్తరణపై గట్టి ఎఫెక్ట్ పడనుంది.

హైదరాబాద్ డిమాండ్ తగ్గలే...

అభివృద్ధికి సాక్ష్యం రాయదుర్గంలో

ఎకరా రూ.177 కోట్ల ధర

సిటీ ప్రగతికి ఏటా రూ.10 వేల కోట్లు..

రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖ చిత్రం మారుతుంది

నరెడ్కో ప్రాపర్టీషోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, మహా: హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. మిగతా 2లో

డీసీసీలపై ముందడుగు

వివరాలు 2లో

ఎమ్మెల్యే భూపతి రెడ్డికి సీఎం రేవంత్ పరామర్శ

నిజామాబాద్ లో పీసీసీ చీఫ్ తో కలిసి పర్యటన

నిజామాబాద్, మహా: తల్లి మరణంతో దుఃఖంలో ఉన్న నిజామాబాద్ (గ్రామీణ) శాసనసభ్యుడు భూపతి రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరామర్శించారు. నిజామాబాద్‌లో జరిగిన భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నరసమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రి దనసరి అనసూయ సీతక్క, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దక్షిణ అయోధ్యకు నూతన శోభ

భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

- ఆలయ విస్తరణ, ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం
- సోమవారం స్థల పరిశీలన,త్వరలో పనులు ప్రారంభం
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి "తుమ్మల" సమీక్ష

02

మహిళా కాంగ్రెస్ పగ్గాలు సంధ్యక్కకు?

పార్టీ కార్యక్రమాల నిర్వహణలో జోరు

గాంధీభవన్ తో పాటు జిల్లాల్లోనూ భారీ కార్యక్రమాలు

ఫౌండేషన్ ద్వారా 2.5లక్షల మంది మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాలు

భువనగిరి పార్లమెంట్, కల్వకుర్తితో పాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు

రేసులోఅనేకమంది నేతలు.. తాజాగా తెరపైకి సంధ్యక్క

కాంగ్రెస్ పార్టీ పక్షాన మరో బలమైన మహిళా గొంతుక

హైదరాబాద్, మహా:

మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అనూహ్యంగా బొజ్జా సంధ్యారెడ్డి పేరు తెరపైకి వచ్చింది. గత కొన్నేళ్ళుగా ఆమె చేస్తున్న సేవా, పార్టీ కార్యక్రమాలు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో.. మహిళలను పార్టీ అభ్యర్థులకు దన్నుగా నిలపడంలో చేసిన కృషి వెరసి పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి వరించింది. అయితే ఇపుడు అనూహ్యంగా మహిళా కాంగ్రెస్ చీఫ్ రేసులో సంధ్యక్క పేరు వినబడుతోంది. మిగతా 2లో

ఫలించిన బుజ్జగింపులు

- అలక వీడిన అంజన్ కుమార్
- మీనాక్షి నటరాజన్, పొన్నం ప్రభాకర్, వివేక్ భేటీ
- సముచిత స్థానం కల్పిస్తామని హామీ

02